# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్: మహేష్ యాదవ్  తెలంగాణ  ఆంధ్ర ప్రదేశ్  సంపుటి : 2  సంచిక : 196  శనివారం 7-12-2024  పేజీలు : 8  వెల-6


## కాకినాడ పోర్టు నుంచి
# బియ్యం అక్రమ రవాణా

కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా

ఆరుగురితో సిట్ ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం

15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం




కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా వ్యవహారంలో విచారణ నిమిత్తం ఏపీ ప్రభుత్వం ఆరుగురితో సిట్ ను ఏర్పాటు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ ఈ సిట్ కు నాయకత్వం వహిస్తారు. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు గోవిందరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, బాలసుందర్ రావు నియమితులయ్యారు. బియ్యం అక్రమ రవాణాపై 13 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. విచారణ జరిపి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిట్ ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో సిట్ కు ప్రభుత్వం పలు అధికారాలను కల్పించింది. తనిఖీలు, జప్తులు, అరెస్ట్ చేసేందుకు అధికారాలు కల్పించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ముందు చూపు వల్లే
# ఈరంగంలో మేటిగా నిలిచాం

విశాఖలో డీప్ టెక్ సదస్సు

ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు

1996లో ఐటీ గురించి మాట్లాడానని వెల్లడి

ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నామని స్పష్టీకరణ

నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యమని ఉద్ఘాటన



అత్యాధునిక సాంకేతికత ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం నాడు గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

-మిగతా 2లో

## చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులతో




తెలంగాణ తల్లి విగ్రహం నమూనా బహిర్గతమైంది. ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను మార్చింది. అయితే ఈ విగ్రహం ఎలా ఉంటుందనే సస్పెన్స్ ఈరోజు వీడింది. బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపురంగు జాకెట్, నుదుటన తిలకంతో తెలంగాణ తల్లిని రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో మొక్క జొన్న, వరి, సజ్జ కంకులు ఉన్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు తెలంగాణ సగటు మహిళను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ తల్లిని రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి యూపీ ప్రభుత్వం ఆహ్వానం

ఆహ్వాన పత్రికను అందించిన యూపీ డిప్యూటీ సీఎం

జుబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన కేశవ ప్రసాద్ మౌర్య

జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహాకుంభమేళా

2లో




## ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను
# కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు

కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఏపీలో పలు జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు

కేంద్రం పరిధిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలు

2లో




## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ

కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామన్న నారాయణ

పార్కులను దాతలు దత్తత తీసుకోవాలని విన్నపం

జగన్ అరాచక పాలన చేశారని మండిపాటు




నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పార్కులు, సెంట్రల్ డివైడర్లను అందంగా ముస్తాబు చేస్తామని తెలిపారు. కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన దాతల సహకారాన్ని కూడా తీసుకుంటామని... దాతలు పార్కులను దత్తత తీసుకోవాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఐదేళ్ల పాటు జగన్ అరాచక పాలన చేశారని, నియంతలా పాలించారని... జగన్ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని నారాయణ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## విజయసాయిరెడ్డిపై క్రిమినల్ కేసు వేస్తా: బుద్దా వెంకన్న

చంద్రబాబుకు కుల పిచ్చి ఉందన్న విజయసాయిరెడ్డి

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బుద్దా వెంకన్న హెచ్చరిక

విజయసాయిపై క్రిమినల్ కేసు వేస్తానని వ్యాఖ్య

2లో



# ముందు చూపు వల్లే ఈ రంగంలో మేటిగా నిలిచాం

'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు.

**చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే...**

1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం.

నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం.

నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను.

అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు.

ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం లాంటిది.

నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు.

ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం.

రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం.

భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం.

ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు.

మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు.

ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు.

తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచుకారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు.

డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు.

ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం.

## విజయసాయిరెడ్డిపై క్రిమినల్ కేసు వేస్తా: బుద్దా వెంకన్న

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కులపిచ్చి ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. మానవ విలువలు లేని వ్యక్తి విజయసాయి అని అన్నారు. జగన్ కు, విజయసాయిరెడ్డికి కుల పిచ్చి ఉందేమో కానీ, చంద్రబాబుకు లేదని చెప్పారు.

విజయసాయిపై క్రిమినల్ కేసు వేస్తానని... ఆయనను జైలుకు పంపేంత వరకు వదలనని బుద్దా వెంకన్న అన్నారు. వ్యాపారవేత్తలను భయపెట్టి, బెదిరించి ఆస్తులు రాయించుకుంటారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టుకు సంబంధించిన వ్యవహారంపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి యూపీ ప్రభుత్వం ఆహ్వానం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు.

ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

## అనాథ పిల్లలకు అన్నదానం

### జిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రఘురాం జన్మదిన వేడుకలు -ఘనంగా శాంతిరాం హాస్పిటల్ డైరెక్టర్ రఘురాం జన్మదిన వేడుకలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు):అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ జిపిఎస్ నాయకులు శుక్రవారం నంద్యాల పట్టణంలో ఎస్ఆర్బిసి పర్యవర్తన లైఫ్ సెంటర్ నందు అనాథ పిల్లలకు, ఎయిడ్స్ బాధిత పిల్లలకు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అనాథ పిల్లలతో కలిసి శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ

ఎంతోమంది నిరుపేద ప్రజలకే కాకుండా గిరిజనులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు చికిత్స అందిస్తున్న హాస్పిటల్ శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బెడ్లు దొరకని పరిస్థితుల్లో ఆపద్బాంధవుడిలా ఆదుకోవడమే కాకుండా ప్రాణాలను కాపాడిన గొప్ప వ్యక్తి డైరెక్టర్ రఘురాం గారు అని అన్నారు. తండాల్లో గ్రామాల్లో శాంతిరాం, మెడికల్ హాస్పిటల్ తరపున బస్సు సౌకర్యం కల్పించి నేరుగా రోగులకు హాస్పిటల్కు తీసుకొచ్చి మెరుగైన చికిత్స అందిస్తున్నారాన్నారు. నిరుపేద గిరిజనులకు 30 నుండి 50% రాయితీ కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు. రఘురాం జన్మదినం సందర్భంగా జిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాలతో వృద్ధులకు వితంతువులకు, పేద పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నేతలు, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ బంజార ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు, అనాథ పిల్లలు, ఎయిడ్స్ బాదిత పిల్లలు పాల్గొన్నారు లిఅనాథ పిల్లలకు

అన్నదానం

**జిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రఘురాం జన్మదిన వేడుకలు**

**ఘనంగా శాంతిరాం హాస్పిటల్ డైరెక్టర్ రఘురాం జన్మదిన వేడుకలు**

అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ జిపిఎస్ నాయకులు

శుక్రవారం నంద్యాల పట్టణంలో ఎస్ఆర్బిసి పర్యవర్తన లైఫ్ సెంటర్ నందు అనాథ పిల్లలకు, ఎయిడ్స్ బాధిత పిల్లలకు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అనాథ పిల్లలతో కలిసి శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం గారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు



పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ

ఎంతోమంది నిరుపేద ప్రజలకే కాకుండా గిరిజనులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు చికిత్స అందిస్తున్న హాస్పిటల్ శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బెడ్లు దొరకని పరిస్థితుల్లో ఆపద్బాంధవుడిలా ఆదుకోవడమే కాకుండా ప్రాణాలను కాపాడిన గొప్ప వ్యక్తి డైరెక్టర్ రఘురాం గారు అని అన్నారు. తండాల్లో గ్రామాల్లో శాంతిరాం, మెడికల్ హాస్పిటల్ తరపున బస్సు సౌకర్యం కల్పించి నేరుగా రోగులకు హాస్పిటల్కు తీసుకొచ్చి మెరుగైన చికిత్స అందిస్తున్నారాన్నారు. నిరుపేద గిరిజనులకు 30 నుండి 50% రాయితీ కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు. రఘురాం జన్మదినం సందర్భంగా జిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాలతో వృద్ధులకు వితంతువులకు, పేద పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నేతలు, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ బంజార ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు, అనాథ పిల్లలు, ఎయిడ్స్ బాదిత పిల్లలు పాల్గొన్నారు

## ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందులో ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించారు.

రాష్ట్రంలో అనకాపల్లి, చిత్తూరు జిల్లా వలసపల్లె, సత్యసాయి జిల్లా పాలసముద్రం, గుంటూరు జిల్లా తాళ్లపల్లె, పల్నాడు జిల్లా రొంపిచెర్ల, కృష్ణా జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా నూజివీడు, నంద్యాల జిల్లా డోన్ లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు పేరుంది. వీటిలో సీబీఎస్ఈ సిలబస్ తో బోధన ఉంటుంది. విద్యా ప్రమాణాల పరంగా కేంద్రీయ విద్యాలయాలు ఉన్నతస్థాయిలో ఉంటాయి.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళి.



నందికొట్కూరు డిసెంబర్ 6 పల్లె వెలుగు) మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకను శుక్రవారం ఎమ్మార్పీఎస్ మాజీ జాతియా నాయకులు నందికొట్కూరు మండల ఇంచార్జ్ కె.వి రమణ మాదిగ, జిల్లా నాయకులు ప్రేమ్ రాజ్, విజ్జి మాదిగల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మాదిగ, బొల్లవరం గ్రామం ఎంఎస్పి నాయకులు నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్, రాముడు, శేషన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి సహకరించండి

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని నంద్యాలలోని కలెక్టర్ వారి కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.అదేవిధంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్‌లను కూడా కార్యనిర్వహణాధికారివారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అధికారులందరికీ స్వామివార్ల ప్రసాదం, 2025 సంవత్సరపు డైరీ, క్యాలెండర్లు కూడా అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమములో సీనియర్ వేదపండితులు గంటిరాధకృష్ణశర్మ, అర్చకస్వాములు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు ఇజాస్ మృతి బాధాకరం

### సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 6 పల్లె వెలుగు: నంది పత్రిక రాయచోటి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు ఇజాస్ ఆకస్మిక మృతి బాధాకరం అని, ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోందని.. రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.



శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని మృతుడు నివాసంలో ఇజాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించి.. అంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆకతాయి చేష్టలు.. విద్య బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి ప్రాణాలు కోల్పోవడానికి కారణం అవ్వడం బాధాకరం అన్నారు. ఇటువంటి సంఘటనలు విద్యార్థి లోకానికే చెడ్డ పేరు తీసుకువస్తుందన్నారు. ఈ సంఘటనంపై ముఖ్యమంత్రి సీరియస్ గా ఉన్నారన్నారు. ఇజాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని.. ఇజాస్ మృతికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేపట్టి తెలుసుకుంటామన్నారు. ఉర్దూ పాఠాశాల అందరితో ఆప్యాయంగా, మంచిగా మాట్లాడే.. ఒక మంచి ఉపాధ్యాయుని కోల్పోయిందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పును, తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫోన్ చేసి మృతుని కుటుంబసబ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు.

## శబరిమలలో నటుడికి వీఐపీ దర్శనంపై కేరళ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

శబరిమల అయ్యప్పస్వామి వారిని మలయాళ నటుడు దిలీప్ నిన్న దర్శించుకున్నారు. అయితే అతనికి అధికారులు వీఐపీ దర్శనం కల్పించారు. నటుడికి వీఐపీ దర్శనం కల్పించడంపై ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు మీద కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

నటుడు దిలీప్ కుమార్ వీఐపీ దర్శనం చేసుకున్న సమయంలో చాలామంది భక్తులు గంటల తరబడి క్యూలైన్లో నిల్చోవాల్సి వచ్చింది. కొంతమంది భక్తులు అయ్యప్పస్వామి వారిని దర్శించుకోకుండానే వెనుదిరిగారు. ఈ మేరకు స్థానిక పత్రికల్లో వార్తలు వచ్చాయి.

మీడియాలో వచ్చిన వార్తలను కేరళ హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారించింది. నటుడు దిలీప్‌కు విఐపీ దర్శనం కల్పించడాన్ని తప్పుబట్టింది. అంతేకాకుండా, నటుడు చాలాసేపు ఆలయంలో ఉండటానికి అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించింది. ఆయన కారణంగా పిల్లలు, వృద్ధులు సహా ఎంతోమంది భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి నిలబడాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవస్థానం బోర్డే ఇలా చేస్తే ఇక భక్తులు ఎవరికి ఫిర్యాదు చేస్తారని మండిపడింది.రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులకు మాత్రమే వీఐపీ దర్శనం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఇతరులకు ప్రత్యేక దర్శనం అంటే నిబంధనలకు విరుద్ధమే అని తెలిపింది. శనివారం లోగా పోలీసులు దర్యాప్తు చేసి... ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలను కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

# భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ వర్ధంతి



**బేతంచెర్ల డిసెంబర్ 6 పల్లె వెలుగు**
భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న అవార్డు గ్రహిత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ డాక్టర్ బాబా సాహెబ్ గా సుపరిచితుడు. 1891ఏప్రిల్ 14 నజన్మించారు.1956 జనవరి 6 వతేది మరణించారు ప్రముఖ భారతీయ న్యాయవాది .ఆర్థిక శాస్త్ర వేత్త.భారతీయ నేత, భారత రాజ్యాంగ రూపకర్త,సామాజిక సమానత్వం కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ భారతరత్న డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నాడు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డివైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణం లో శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం ( ప్రభుత్వ ఆస్పత్రి ) దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కొరకు మనమందరమూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలోమాల మహానాడు జిల్లా



నాయకులు బి. మద్దిలేటి,వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కోట్లమధు, తిమ్మయ్య, వైబి. శేఖర్ రెడ్డి, ఖాజా, సలీమ్, పి. చలపతి రెడ్డి,మనోహర్ నాయుడు,రామ నాయుడు,ఫిరోజ్, అల్లా బకాష్, సయ్యద్, షేక్షా,నడ్డి శ్రీనివాసులు, ఉయ్యాలవాడ భాస్కర్, జి. మురళీకృష్ణ బి.రమేష్ జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 12న నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

**రిజిస్ట్రేషన్ కొరకు ఈ నెల 8వ తేదీ వరకు పొడిగింపు**

**12 విభాగాలలో పోటీలు**

**నంద్యాల జిల్లా బ్యూరో :- డిసెంబర్ 07 పల్లె వెలుగు** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఈనెల 8వ తేదీ లోపల ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు గడువు పెంచడం జరిగింది.

12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహించబడతాయి.

వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. ఒక్కొక్క విభాగంలో పదవ స్థానం వరకు విజేతలుగా నిలిచిన వారికి మొత్తం 12 విభాగాల్లో 120 మందికి ట్రోఫీలను నంద్యాల లయన్స్ క్లబ్ యూత్ వింగ్ వారి సహకారంతో అందజేయడం జరుగుతుందని, క్రీడాకారులకు భోజన వసతిని ఎన్.ఆర్.జి చెస్ అకాడమీ గౌరవాధ్యక్షులు, బేతంచర్ల పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ రాజేష్ కల్పిస్తున్నారు. నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి. రవికృష్ణ మరియు జి .రామ సుబ్బారెడ్డిలు కోరారు.




ఇతర వివరములకు సంప్రదించాల్సిన నంబర్ 9010451585

# భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగ బ్యూరో.......**రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

శుక్రవారం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .జిల్లాలో 472 గ్రామాలు ఉన్నాయని అందులో 250 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన గ్రామాల్లో కూడా రీ సర్వే పనులు చేయాల్సి ఉందన్నారు.. రీ సర్వే జరిగిన, జరగని అన్ని గ్రామాల్లో కూడా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.....గ్రామాల్లో చాలా వరకు భూ సమస్యలు ఉన్నాయని, మ్యుటేషన్ , వారసత్వంగా వచ్చే కుటుంబ సభ్యుల ఆస్తి భాగాల పరిష్కారం, సర్వే, పాస్ బుక్కులు రాకపోవడం, అలాగే సరిహద్దు తగాదాలు ఇలా చాలా రకాల సమస్యలు అర్జీల రూపంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో వస్తూ ఉంటాయన్నారు. గ్రామాల్లో ఉండే ప్రజలు చాలా దూరం నుండి సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ కి రాకుండా....గ్రామాలలోకే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం వచ్చి గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతోందన్నారు.. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని.. మిగిలిన సమస్యలకు ఒక రసీదు ఇచ్చి తర్వాత చట్టపరంగా ఏ విధంగా అయితే చర్యలు తీసుకోవాలో ఆ విధంగా చర్యలు తీసుకొని పరిష్కార మార్గం చూపించాలన్నారు.. డిసెంబర్ 6వ తేది నుండి జనవరి 8వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 33 రోజులు పాటు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు..

ఎలాంటి భూ సమస్యలు ఉన్నా దరఖాస్తులు ఇచ్చి పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు..

పాస్ బుక్ మ్యుటేషన్, సర్వే, లాంటి సమస్యలు ఏమున్నా యూజర్ ఛార్జ్ ఫీజు లేకుండా ఆన్లైన్ లో పేరు నమోదు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, దేవాదాయ, సచివాలయం, వక్ఫ్ కి సంబంధించిన అధికారులు అందరూ ఇక్కడే ఉన్నారని, మీకు సంబంధించిన సమస్యలు ఏవైనా పరిష్కారం కానివి ఉంటే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు.. ప్రొసీజర్ ప్రకారం చేయాల్సినవి ఏవైనా ఉంటే గ్రామ సభలు పూర్తైన 45 రోజుల్లో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు..

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైసంతకం చేయడం జరిగిందన్నారు. .భూములు ఆక్రమణలకు గురికాకుండా ఉండడం కోసం ముఖ్యమంత్రి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కూడా తీసుకు వచ్చారన్నారు. పాణ్యం నియోజకవర్గంలో ఓర్వకల్లు, కల్లూరు మండలాల్లో చాలా ఖరీదైన వక్ బోర్డు ఆస్తులు, దేవాదాయ ఆస్తులు అన్నీ కూడా ఆక్రమణలకు గురయ్యాయని, వాటిపైన దృష్టి సారించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు ..స్థానికంగా ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువస్తూ, వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు..

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ . రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో రిజిస్టర్ చేసి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన ప్రతి విజ్ఞప్తిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా దరఖాస్తు ఏ దశలో ఉంది అని ఆన్లైన్ లో ట్రాక్ చేసుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యల్లో ఎక్కువ శాతం సరిహద్దు సమస్యలు, విస్తీర్ణంలో వ్యత్యాసం ఉన్నపుడు సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో భూసమ్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూవివాదాలను పరిష్కారం కోసం కలెక్టర్, తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే వారమని కానీ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు అనే కార్యక్రమం ద్వారా గ్రామానికి వచ్చి ప్రజల నుంచి అర్జీలు తీసుకొని పరిష్కారం చేయడం జరుగుతోందన్నారు .డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని పరిష్కారం పొందాలన్నారు. అదే విధంగా పెద్దపాడు గ్రామంలో గతంతో గ్రామ కంఠం క్రింద ఉండడం వల్ల 200 ఇళ్లకు ప్రాపర్టీ టాక్స్ అనేది రాలేదని, వాటిని త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు, జాయింట్ కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, , పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ దీప్తి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 11న డి ఈ ఓ కార్యాలయం ముందు నిరసన జయప్రదం చేయండి :యూటీ ఎఫ్




**నందికొట్కూరు డిసెంబర్ 5 పల్లె వెలుగు** విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయా లకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పోరాట కార్యాచరణ లో భాగంగా ఈనెల 11వ తేదీ న అన్ని జిల్లాల డీఈఓ కార్యా లయాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి జే.సుధాకర్,జిల్లా కార్య దర్శి ముర్తుజావలి,వెంకట ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత ప్రభుత్వం లో విపరీతంగా ఉపాధ్యాయుల పైన పని ఒత్తిడి ఉండేదని,కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఏ మార్పు లేదని అదే ఒత్తిడి కొనసాగుతున్న దని వారు తెలిపారు.విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయా లు ఈ గందరగోళానికి కారణమని వారు తెలిపారు.పదో తరగతి విద్యార్థుల సంసిద్ధత పేరుతో ఇటీవల విడుదల చేసిన కార్యాచరణ ప్రణాళిక ఉపాధ్యాయులను ఇబ్బందుల కు గురి చేస్తున్నదన్నారు .ఈ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారాలు మిగతా సెలవు దినాలలో కూడా ఉపాధ్యాయు లు పనిచే యాల్సివస్తుందని వాపోయారు .ఒక పక్క ఆపార్ నమోదు,ఆన్ లైన్ లో మార్కులు నమోదు,యు డైస్, పిల్లల హాజరు ఆన్ లైన్ చేయడం, గూగుల్ లింకు లు ఫిల్ అప్ చేయటం,ట్రైనింగులకు హాజరు కావడం, హెడ్ మాస్టర్ మీటింగ్ లు,నెట్ వర్క్ లు పని చేయక, సర్వర్ లు పని చేయక ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని .ఇన్ని రకాల బోధన నేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సన్నగిల్లుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర కార్య క్రమాలను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 11వ తేదీన నంద్యాల జిల్లా డిఈఓ కార్యా లయం ముందు నిరసన ధర్నా కు ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సత్యనారా యణ, రాముడు, ఇలియాస్ బేగ్, వాసు,వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్,వెంకటరమణ, నాగరాజు,రహిమాన్, జయ సూర్య రాజు, జగదీష్, చిన్న మూర్తు జావలి, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకున్న అక్కినేని ఫ్యామిలీ



**శ్రీశైలం డిసెంబర్ 6 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారిని సతి సమేతంగా దర్శించుకున్న అక్కినేని నాగార్జున అక్కినేని నాగచైతన్య అక్కినేని శోభిత

ఆలయముకద్వారా వద్ద ఆలయ మర్యాదలతో అర్చక స్వాములతో దేవస్థానం అధికారులు మర్యాదపూర్వకంగా స్వామి అమ్మవార్ల అభిషేకం శ్రీ

భ్రమరాంబా దేవి కి కుంకుమార్చన వేద పండితులతో ఆశీర్వావచనంతో ఘనంగా సత్కరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పోలీస్ అధికారులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది

## శ్రవణా నక్షత్రం సంధర్భంగా శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామీ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది....



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారులు కళ్యాణ్ శర్మ , శివ శంకర్ శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయధారులు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని విజయమ్మ కుమార్తె వందన రెడ్డి కుటుంబ సభ్యులు ,గ్రామ భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం సూపరింటెండెంట్







### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్రాండ్ తనిఖీలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

కర్నూలు పల్లె వెలుగు ....కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా, ఈరోజు పలు విభాగాలైన రేడియాలజీ విభాగం, మెడికల్ వార్డులు, సుశ్రుత భవన్, ఆర్థో, జనరల్ సర్జరీ, సదరం, బర్న్స్ వార్డ్, %ణ×జు×జూ%, పేయింగ్ బ్లాక్, హౌస్ సర్జన్ కోటర్స్, గైనిక్ మరియు సదరం, ఫిజియోథెరపీ, పీడియాట్రిక్ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.

ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆసుపత్రి ఆవరణలో పందులు ఎక్కడపడితే అక్కడ తిరుగుతున్నాయి మరియు ఎవరు పందులను వదలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు.

ఆసుపత్రి ఆవరణలో నీరు పొంగి ప్రవహిస్తున్నా స్పందించకపోవడం మరియు సరిగా ఆపకపోవడంపై ముగ్గురు వాటర్ మ్యాన్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు అన్ని విభాగాలలో వాటర్ టాంకర్లలో ఓవర్ ఫ్లో కాకుండా చూసుకోవాలని వాటర్ మెన్స్ కు ఆదేశించారు.ఆసుపత్రిలో ఉన్న నర్సింగ్ సిబ్బంది పలు విభాగాలలో ఉండే వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది కూడా రౌండ్స్ లో పాల్గొని పేషెంట్లకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్స్ మరియు ట్రీట్మెంట్ ప్రాపర్ గా అందించే విధంగా చూసుకోవాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.సదరం రౌండ్స్ నిర్వహించి అక్కడ ఉన్న సదరం సిబ్బందితో సదరం అప్రూల్ అయినా డేటా మరియు ఎంట్రీస్ తదితర వివరాల గురించి ఆరా తీశారు అనంతరం సంబంధిత వైద్యులతో డేటా కంప్లీట్ చేసి డేటాను డిలే కాకుండా చూసుకోవాలని సదరం సిబ్బందికి ఆదేశించారు.

ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో ఈ హాస్పిటల్ డిశ్చార్జ్ మాడ్యూల్ డేటా గురించి ఆరా తీశారు అనంతరం ఈ హాస్పిటల్ డిశ్చార్జ్ మాడ్యూల్ డేటాని త్వరగా అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.

డ్రైనేజ్ పైప్ లైన్ (మురుగు నీటికి) మరమ్మతుల క్లియర్ చేయడానికి శానిటేషన్ మరియు ఏపీఎంఐడిసి ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు.

పెయిన్ బ్లాక్ లో అదునాతనంగా ఏర్పాటు చేసిన నాలుగు డీలక్స్ రూములు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు త్వరలో వాటినీ ప్రారంభిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ %+%2, . విమలమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# నేడు మెగా పెరెంట్ టీచర్ మీటింగ్

కర్నూలు పల్లె వెలుగు ..పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమము. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టరుగారు, జిల్లా విద్యా శాఖాధికారి ఆదేశాల మేరకు, మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు అందరూ రేపటి మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కోసం సర్వం సిద్ధం చేశారు. కల్లూరు మండలం లోని 78 ప్రభుత్వ పాఠశాలల్లో రేపు 07.12.2014 తేదీన మెగా పెరెంట్ టీచర్ మీటింగ్ జరగనున్నది. ఇప్పటికే పాఠశాలల తరపున విద్యార్థుల తల్లిదండ్రులకు, శాసన సభ్యులైన గౌరు చరితా రెడ్డి కి, స్థానిక ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆహ్వానాలు అందాయి. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ .%+%. బిందు మాధవ్ కల్లూరు మండలం లోని ఏ.పి.మోడల్ స్కూల్ పెద్దపాడు లో పాల్గొననున్నారు. జిల్లా పరిషత్ సి ఇ ఓ నాసర రెడ్డి వీకర్ సెక్షన్ కాలనీ లోని హై స్కూల్ లో పాల్గొంటారు. కల్లూరు మండల ప్రత్యేకాధికారిణి దీప్తి జిల్లా పరిషద్ హై స్కూల్ ఉలిందకొండ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాల్గొంటారు. జిల్లా స్థాయి అధికారులకు ఒక్కొక్కరికి ఒక్కో పాఠశాల ను కేటాయిస్తూ రేపు జరిగే మెగా పెరెంట్స్ మీట్ సందర్భంగా ఆ పాఠశాల ను సందర్శించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. నాణ్యమైన విద్య, పాఠశాల వసతుల కల్పన గురించిన ఆశావహ సందేశాన్ని తల్లిదండ్రులకు, సమాజానికి అందజేయాలని, విద్యార్థుల చదువు, ప్రవర్తన గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్మాణాత్మకంగా చర్చించాలని, సచివాలయం మహిళా పోలీసులు పోక్సో చట్టము, సైబర్ క్రైమ్ పట్ల ఈ సమావేశంలో అవగాహన కల్గించాలని జిల్లా కలెక్టరు యం. ఈ. ఓ లకు, హెచ్ ఎమ్స్ కు ఆదేశాలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్య కమిటీ (యస్ ఎం సి) తరపున తల్లిదండ్రులకు ఆన్లైన్ ఆహ్వానాలు అందాయి. మండలంలోని 78 పాఠశాలల్లో తల్లిదండ్రులందరికీ మండల విద్యాశాఖ తరపున మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నకు ఆహ్వానం అందిస్తూ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టరు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించి డాక్యుమెంట్ రూపంలో ఆన్ లైన్ నివేదికలు పంపించాలని కల్లూరు మండల విద్యాశాఖాధికారులు వనజ కుమారి, శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు అందరికీ సూచించారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల సూర్య



పల్లె వెలుగు . డిసెంబర్ :06 డోన్ మండలం యు కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో

సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు భోజనం స్వయంగా వడ్డించారు.పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆదేశించారు.

# డోన్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి



డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :06 భారత రాజ్యాంగ పితామహుడు, న్యాయ కోవిదుడు తత్వవేత్త, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి అందరికీ ఆదర్శవంతుడు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకొని అమలు చేస్తే దేశంలో అసమానతలు తొలగిపోతాయి.

కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు భూమా నాగన్న, మాదిగ,ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీరాములు.

డోన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎమ్ ఆర్ పి ఎస్, మరియు కాంగ్రెస్ పార్టీ, %డ% ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణములో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు,రిజర్వేషన్లు అమలుతోనైనా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ ఆశించారన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో నేటికీ ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కాని దయనీయ పరిస్థితి నెలకొనిందని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం 56 కార్పొరేషన్ల పేరుతో నాటకాలు ఆడిందని ఒక్క కార్పొరేషన్ కు కూడా నిధులు కేటాయించలేదన్నారు. ఆర్థికంగా చితికిపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా కాకుండా ఆయా వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కోసం అంబేద్కర్ రిజర్వేషన్లను అమలు చేశారన్నారు. నేడు దళితులు, పేదలు, అణగారిన వర్గాలు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితమేనని చెప్పారు, కేవలం ఓట్ల కోసమే నేటి పాలకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారని ఆచరణలో మాత్రం ఆయన ఆలోచనలను పక్కన పెట్టేసారన్నారు. ఎన్నికల సమయంలో దళితుల ఓట్ల కోసం అంబేద్కర్



ఆశయాలు అమలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు, ,ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకొని అమలు చేస్తే దేశంలో అసమానతలు తొలగిపోతాయని అయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి ఎమ్మార్పీఎస్ లీడర్ భూమా నాగన్న, ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీరాములు, ఆవులదొడ్డి గ్రామ సర్పంచ్ యు మద్దిలేటి,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై శేఖర్ యాదవ్, విద్యార్థి సంఘం నాయకులు శివన్న జయరాం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు, జీవన్ బాబు, డోన్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి హనుమాన్, కాంగ్రెస్ నాయకులు రహీం బాషా, హుస్సేన్ బాషా, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం



పల్లె వెలుగు డిసెంబర్ :06 డోన్ పట్టణానికి చెందిన స్వర్గీయ కడిమెట్ల నాగరాజు జ్ఞాపకార్థం నాగరాజు కుమారులు రాజేంద్ర వరప్రసాద్, వంశీ కృష్ణ, సురేష్ బాబు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి గర్భిణీలకు, వైద్యం కోసం వచ్చిన పల్లె ప్రజలకు ఆహారాన్ని వడ్డించి వందలాది మంది ఆకలి తీర్చారు. నాగరాజు జ్ఞాపకార్థం ఆసుపత్రిలో అన్నదానం చేయించిన నాగరాజు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కడిమెట్ల సురేష్ బాబు, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, మోహన్ రెడ్డి, భాస్కర్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు .



### డా.బి.ఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు....బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు . డా.బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి, విద్యావంతులు అని, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ త్యాగానికి, కృషికి, , నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, నిదర్శనం అని కలెక్టర్ కొనియాడారు.. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే



దానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

పల్లె వెలుగు డిసెంబర్ :06 డోన్ పట్టణంలోనిసామాజిక విప్లవ దార్శనికుడు, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు. ఆయన స్ఫూర్తి ఎల్లవేళలా సమాజానికి మార్గదర్శకంగా నిలిచేందుకు విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ వారి సామాజిక న్యాయ మహాశిల్పాన్ని ఏర్పాటు చేశాం. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, వైస్ చైర్మన్ జాకిర్,సింగిల్ విన్డో మాజీ చైర్మన్ సోమేశ్ యాదవ్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.



## ఇరుముడితో కొత్తూరు సుబ్బారాయుడు స్వామి

శిరివెళ్ళ: మండల పరిధిలోనీ కోటపాడు గ్రామంలో గల రామాలయం లో శుక్రవారం పలువురు కొత్తూరు సుబ్బరాయుడు స్వామి మాలధారులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి స్వీకరించారు.



అనంతరం విశేష పూజలు, భజనలు చేసి కొత్తూరు సుబ్బరాయుడు పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. కుటుంబ సభ్యులంతా వీడ్కోలు పలకగా మేళా తాళలతో ఊరేగింపుగా బయలుదేరారు.. స్వామివారి నామస్మరణతో మాలాధారణ ధరించిన స్వాముల తో కలిసి భక్తులు కూడా అధిక సంఖ్యలో శ్రీ కొత్తూరు సుబ్బరాయుడు స్వామి పుణ్యక్షేత్రానికి బయలుదేరారు.

# ఫిర్యాదులన్నింటినీ పరిష్కరిస్తాం

## టి.రామచంద్రాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అదితిసింగ్




**కడప చీఫ్ బ్యూరో,డిసెంబర్ 6 పల్లె వెలుగు** ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులన్నింటికి పరిష్కార మార్గం చూపుతామని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ సదస్సులో భాగంగా సి కె దిన్నే మండలంలోని టి రామచంద్రపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రెవెన్యూ సదస్సులను నిర్వహించిందన్నారు. రెవెన్యూ శాఖ సిబ్బంది శ్రద్ధ వహించి అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. టి రామచంద్రపురం లో నిర్వహించిన గ్రామసభలో నాలుగు అర్జీలు స్వీకరించామని తెలిపారు. అందులో రెండు మ్యుటేషన్ సంబంధించినవి, ఒకటి సర్వేనెంబర్ మార్పుకు సంబంధించినది, కాగా మరొకటి భూ వివాదానికి సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటన్నింటిని పిజిఆర్ఎస్ ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో నమోదు చేయడం జరిగిందని. వీటిపై పూర్తిస్థాయి పరిశీలన చేసి త్వరితన పరిష్కార మార్గం చూపుతామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,, సీకే దిన్నే తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి



## స్మార్ట్ సిటీ చైర్మన్ కలెక్టర్ డా . ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, చీఫ్ బ్యూరో డిసెంబర్ 6 పల్లె వెలుగు**

స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయించాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు.

శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు స్మార్ట్ సిటీ ఎం.డి.,, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 36 వ బోర్డు మీటింగ్ జరిగింది. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు.

ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇంజనీరింగ్ చీఫ్ మరియన్న డా. రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ , పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అని అన్నారు. 85 శాతం పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న వివిధ ప్రాజెక్ట్స ల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి, ఈ ఈ బి. చంద్రశేఖర్, ఏఇకామ్ ప్రతినిధి బాలాజీ, డి ఈ లు , స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## హెూంగార్డు ఉత్తమ సేవలకు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస,



**ఆత్మకూరు డిసెంబర్06 పల్లె వెలుగు**

విధి నిర్వహణలో అంకిత భావం నిఖచ్చితతొ పనిచేసి ప్రజలకు ఉత్తమమైన పోలీసు సేవలను అందించిన హెూంగార్డు చక్రపాణిని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ప్రశంశ పత్రం దుశ్యాలువాలతో ఘనంగా సన్మానించారు, హెూంగార్డుల రైసింగ్ డే ని పురస్కరించుకొని హెూంగార్డు చక్రపాణిని జిల్లా పోలీస్ బాస్ సత్కరించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు, పోలీసులంటే ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఉత్తమ సేవలందించేందుకు ప్రభుత్వం చే నియమించబడ్డ సేవకులని గుర్తించుకుని అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్నునలు పొందాలన్నారు, పోలీస్ అంటేనే రక్షణకు చిరునామాగా భావించే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి పోలీసు పనిచేసి ప్రజల్లో పోలీసుల గౌరవాన్ని మరింత పెంచాలన్నారు, ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి న్యాయం చేసే విధంగా ప్రజలతో మమేకమై అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ నేరాలను అరికట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు, ఇలాంటి ఉత్తమ సేవలందించిన హెూంగార్డును అభినందిస్తూ సత్కరించడంఅభినందనీయమని పలువురు పోలీసులు ఉన్నఅధికారులుసిబ్బందిపలువురుప్రజాసంఘాలునాయకులుహర్షవ్యక్తంచేస్తూశుభాకాంక్షలుతెలుపుతున్నారు,



## వివేకానంద విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు నేషనల్ అవార్డ్





- నేషనల్ టాటా జ్యూరీ ట్రైబుల్ బ్లేజర్ అవార్డు ను రాష్ట్ర ఎంఎల్సి రామచంద్రారెడ్డి, మాజీ సిబిఐ డైరెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందుకున్న కరస్పాండెడ్ ఆర్ ఎస్ ఆర్ గోపాల్
- 27 రాష్ట్రాల్లో 3000 స్కూల్ కు నేషనల్ అవార్డు ప్రధానం
- నంద్యాల జిల్లాలో బనగానపల్లె, నంద్యాల, పాములపాడు పాఠశాలలకు నేషనల్ అవార్డ్స

**పాములపాడు నవంబర్ 6 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, మండల కేంద్రమైన పాములపాడు లో శ్రీ వివేకానంద విద్యా విహార ఇంగ్లీష్ మీడియం మీడియం స్కూలుకు హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో రతన్ టాటా జ్యూరీ ట్రైబుల్ బ్లేజర్ నేషనల్ అవార్డును స్కూల్ కరస్పాండెంట్ ఆర్ ఎస్ ఆర్ గోపాల్ అందుకోవడం జరిగింది. నేషనల్ అవార్డులను అందించినటువంటి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ సిబిఐ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఇతర విద్యావంతులు మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలలో ఉన్న విద్యా విలువలను పెంపొందించే ప్రక్రియ భాగంగా జాతీయస్థాయి రతన్ టాటా ట్రైయిల్ బ్లేజర్ అవార్డ్స అందించడం అభినందనీయమన్నారు. మారుతున్న సాంకేతిక విలువలు కనుగుణంగా విద్యాసంస్థలు చదివే విద్యార్థులకు అత్యున్న ప్రమాణాలతో కూడుకున్న విద్యను అందించే కార్యక్రమాలు నిర్వహించడం ఇండియాలోనే అతిపెద్ద కార్యక్రమం అన్నారు.. సుమారు 27 రాష్ట్రాల్లో నిర్వహిస్తా 3000 స్కూల్స్ కు అవార్డులు ప్రధానం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. 150 కి పైగా ఇండియా ఎగ్జిబిషన్ ఎక్స్పో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యావంతులు, మేధావులు, పాఠశాల కరెస్పాండెన్స్, ఉపాధ్యాయులు, సామాజికవేత్త కడియం పుల్లన్న యాదవ్, తాజా విశేషం తెలుగు దినపత్రిక ఎడిటర్ రాయపాటి మురళీమోహన్, జర్నలిస్ట్ శివ శంకర్ మరియు మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అణగారిన ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజ్యాంగ సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు మన భారత రాజ్యాంగం అన్ని రాజ్యాంగంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగం అని అంబేద్కర్ పేద బడుగు బలహీన అన గారిన వర్గాల వారి కోసం పోరాడారని ఆయన గొప్ప మానవతావాదని సామాజిక న్యాయం అంబేద్కర్ సిద్ధాంతమన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను బౌద్ధ తాత్విక దృక్పథంతో మేళవించారన్నారు ఆయన వ్యక్తిత్వం అవినీతి రహిత జీవన వ్యక్తిత్వంలో ఉన్న నిక్కచ్చితనం ఆయన్ని ప్రపంచ మానవుడిగా విస్తరింప చేసిందని రాజ్యాంగ నిర్మాణంలో ఉన్న ప్రతిష్టత వలన దాని మౌలిక రూపాన్ని మార్చాలనుకునే వారి ప్రయత్నాలు విఫలమైతున్నాయన్నారు ప్రపంచ యుగపురుషుడు బాబా బ్ సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మనీయులని ఆయనకు వర్ధంతి ఉంటుంది కానీ మరణం ఉండదని కోట్లాది బహు జనుల గుండెల్లో భారత రాజ్యాంగ రూపంలో బ్రతికి ఉన్నారని ఆయన దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దశమి ప్రసాద్ నేరెళ్ల కళ్యాణ్ జజ్జూరి మరియదాసు మునయ్య, జానీ వెంకటేశులు సాత్రి రాజు డాక్టర్ వెస్లీ కోయిలకుంట్ల ప్రసాద్ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు

# 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## సత్రం అభివృద్ధికి కృషి చేస్తాం



**ఆళ్లగడ్డ: ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు** మండలంలోని అహెూబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగ ఒంటరి నిత్యాన్నదాన సత్రం 2025 నూతన క్యాలెండర్ ను లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, మైలేరి మల్లయ్య, జిల్లా సంఘం నాయకులు కోనేటి చంద్రబాబు నాయుడు, గూడూరు సంజీవ రాయుడు, రామకృష్ణ, న్యాయవాది పత్తి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. సత్రం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని చెప్పారు. అన్నివర్గాల వారికి సత్రం సేవలను అందిస్తామని చెప్పారు. తమ సంఘం అభివృద్ధికి ఐక్యమత్యంగా కృషి చేస్తామన్నారు. విద్య, రాజకీయం, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు సత్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టుకూరు తిరుపాలు, పత్తి సూర్యనారాయణ,కసెట్టి నాగిరెడ్డి, కొల్లం పుల్లయ్య, నీలి రామారావు, శ్రీపతి ప్రసాదు, మునయ్య, సిద్ధి నారాయణ, గాంతి శ్రీను, అంగం శివ రాయల్, బండి రామచంద్రుడు, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, హరి ఓం కృష్ణ, శ్రీనివాసులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మలూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.



**పాములపాడు డిసెంబర్ 6 పల్లె వెలుగు** –పాములపాడు మండలంలోని, తుమ్మలూరు గ్రామంలో నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసి, అంబేద్కర్ చిత్రపటానికి మండల నాయకులతో, అధికారులతో, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు ఎంపీడీవో– ఎన్.చంద్రశేఖర్, జెడ్పిటిసి తరఫున జి. రామలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ వరప్రసాద్ లు మెడలో పూలమాలలు వేసి, పూల బొకేలు చేతికిచ్చి, ఘన స్వాగతం పలకడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాములపాడు ఎస్సై– కే.సురేష్ బాబు,పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ వరప్రసాద్,మండల నాయకులు తుమ్మలూరు జి.రామలింగారెడ్డి, బల్లమూరి.వెంకటేశ్వరరావు, జూటూరు నాయిని మధు, వాడాల జనార్దన్ రెడ్డి, మద్దూరు తిమ్మారెడ్డి, పాములపాడు సి. గోవిందు, ప్రజానాట్య మండలి కళాకారుడు డి.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్జిని ఆహ్వానించిన మోడల్ స్కూల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య



**పల్లె వెలుగు డిసెంబర్ :06** డోన్ పట్టణం జడ్జి ని ఈ నెల 7 తేదీన ఏపీ మోడల్ స్కూల్ లో జరగబోవు తల్లితండ్రుల సమావేశ సదస్సుకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు మోడల్ స్కూల్ మెంబర్స్ కలసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య, శీను , వీరాంజినేయులు,తదితర మెంబర్లు పాల్గొనడం జరిగింది.

## నంద్యాల జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ శ్రీనివాసరావు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 పల్లె వెలుగు** నంద్యాల కలెక్టర్ ఛాంబర్ లో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా శ్రీశైల దేవస్థాన నూతన కార్య నిర్వహణ అధికారి యం. శ్రీనివాసరావు శుక్రవారం కలిశారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కు శ్రీశైల దేవస్థాన నూతన కార్య నిర్వహణ అధికారి యం. శ్రీనివాసరావు స్వామి వారి చిత్రపటము శేష వస్త్రంతో సత్కరించారు వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి ప్రసాదములను అందజేశారు.

# మండల సర్వసభ్య సమావేశన్నికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**-ప్రభుత్వ సమావేశానికి హాజరు కాకుంటే తోలుతీస్తా**

**-అధికారిక సమావేశాలకు రాకుండా నాటకాలు ఆడుతున్నారా...?**

**-మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఫైర్**

**-అధికారులు పేపర్లో ఉన్నవి చదవడం కాదు ఆచరణలో పెట్టాలి.**

**-సరసభ్య సమావేశానికి రాని అధికారులకు నోటీసులు జారిచేయాలని ఎంపీడీఓకు ఆదేశాలు జారీ**





**కొత్తపల్లి : డిసెంబర్ 6 పల్లె వెలుగు** మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు ప్రభుత్వ సమావేశానికి

హాజరుకాకుంటే తోలుతీస్తా అన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సమావేశ భవనం నందు ఎంపీపీ కిచ్చన్న గారి కుసుమలత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అధికారిక సమావేశాలకు రాకుండా నాటకాలు ఆడుతున్నారా అని ఎమ్మెల్యే గితా జయసూర్య ధ్వజమెత్తారు. అయితే కొన్ని శాఖల అధికారులు వారు హాజరు కాకుండా క్రిందిస్థాయి సిబ్బందిని పంపించడంపై ఆగ్రహాం వ్యక్తంచేశారు. అధికారులు ఎందుకు సమావేశాలకు రావడం లేదని ఎమ్మెల్యే ఫైర్ అయ్యాడు. సర్వసభ్య సమావేశంలో చర్చించే ఏజెండాపై కొంత మంది అధికారులు సంతకాలు చేయకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఎవరైతే సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదో వారికి వెంటనే నోటీసులు ఇచ్చి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మేరికి ఆదేశించారు. అధికారులు సర్వసభ్య సమావేశానికి వచ్చి పేపర్లలో ఉన్నది చదివి పోతే వినేందుకు తను రాలేదని పేపర్లలో ఉన్నవాటిని ఆచరణలో పెట్టారోలేదో అన్ని తెలుసుకుంటున్నానని ఒళ్లు దగ్గరపెట్టుకొని విదులు నిర్వర్తించాలని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత అధికారులపై అందని, అధికారుల పనితీరును గమనించాల్సిన బాధ్యత కూడా ఎంపీటీసీలు, సర్పంచులైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఒక వేల పనిచేయకపోతే అధికారులతో రాజకీయాలకతీతంగా పనులు చేయించుకోవాలని సూచించారు. మండలంలో హార్టీకల్చర్ ద్వారా రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, పనితీరుపై ప్రజలనుంచి వినతులు వస్తున్నాయని వైద్య సిబ్బంది ప్రజా సేవకు ముందుండాలని చెప్పారు. పేపర్లలో లెక్కలు చెప్పినట్లుగానే విధులు నిబద్ధతతో చేయాలని చెప్పారు. ప్రతి శాఖలోని అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అంతకు మునుపు ఆయా శాఖల అధికారులు వారిపరిధిలో జరిగిన అభివృద్ధిపనులు, అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, గ్రామాలలో కావాల్సిన మౌళిక వసతులు, అవసరమైన అభివృద్ధిపనులపై శాఖలవారిగా వివరించారు. నీటి సంఘాల ఎన్నికలు జరిగినట్లుగానే మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఎన్నికలు జరపాలని, ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు మల్టీపర్పస్ గోడౌన్లకు సిబ్బందిని నియమిస్తామన్నారు రవాణాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మండలంలో కిందపడి దెబ్బతిన్న వరిపంటలకు నష్టపరిహారం అందించాలని ఎంపిటీసీ అలీభాషా సభదృష్టికి తెచ్చారు. మండలంలోని కొక్కెరంచ, ఎదురుపాడు, జడ్డువారిపల్లె, నాగంపల్లి గ్రామాలలో పడిపోయిన విద్యుత్ స్థంబాల ౨ స్థానంలోకి కొత్తవి ఏర్పాటుచేయాలని, జలజీవన్ మిషన్ ద్వారా వేసిన కొలాయిలకు తాగునీరు సరఫరా చేయాలని వైస్ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ) ప్రస్తావించారు. విద్యుత్ శాఖ జెఎల్ఎంలు ప్రజలకు అందుబాటులో లేరని, విద్యుత్ కనేక్షన్లు పోయి నెల అవుతున్న పట్టించుకోవడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని గోకవరం సర్పంచు మారెన్న కోరారు. ఈ సమస్యలు అన్నింటిని సంబధిత అధికారులు గుర్తుపెట్టుకొని వచ్చే సర్వసభ్య సమావేశానికల్లా పరిష్కరించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. పనిచేయలేని అధికారులు ఎవ్వరైనా ఉంటే ట్రాన్ఫర్ చేయించుకొని వెల్లాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి, ఏపీఎం పుల్లయ్య, ఎంఈఓ ఇనాయతుల్లా, ఐసీడీఎస్ ఏసీడీపీఓ మంగవల్లీ, పశు వైద్యాధికారి భువనేశ్వరి, వైద్యులు విజయేంద్ర, మహమ్మద్భోగ్, ఏఓ మహేష్, ఏపీఓ హరికృష్ణ, హార్టికల్చర్ అధికారి చందన, ఆర్ డబ్లూఎస్ ఏఈ జూబేర్, పీఆర్ ఏఈ మద్దిలేటి, కో-ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, సరం ౖచులు బాలఎల్లయ్య, నిత్యలక్ష్మీదేవి, శోభలత, జమిలాభీ, నాజియా, మారెన్న. చంద్రశేఖర్ యాదవ్, మశమ్మ, సరస్వతి, వైస్ ఎంపీపీ-2 జయమ్మ. ఎంపీటీసీలు శివన్న. బాలరాజు, అలీబాషా, మూబీనాబేగం, రమిజాబి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్



**కొత్తపల్లి: డిసెంబర్ 6 పల్లె వెలుగు** గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూములకు చెందిన ఎటువంటి సమస్య ఉన్న పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ రెవెన్యూ సదుస్సులో భాగంగా భూమి కొలతలకు 20 ధరఖాస్తులు, ఆన్లైన్, చేర్పులు, మార్పులు చేయించుకొనేందుకు 30 మంది రైతులు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. అనంతరం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య రెవెన్యూ సదస్సును ఆకస్మీక తనిఖీ చేశారు. రైతుల భూములకు చెందిన ఏ సమస్యకైనా అధికారులు సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, సర్పంచు శోభలత, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ.. సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రమిజాబీ, రైతులు పాల్గొన్నారు.

## పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి...



**వెలుగోడు డిసెంబర్06 పల్లె వెలుగు** వెలుగోడు మండలం వెలుగోడు రైతు సేవ కేంద్రంను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రబీలో సాగుచేసిన పంటల వివరాలు ఈ పంట నమోదు త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. రబి పంట భీమా కొరకు రైతులు ప్రీమియం చెల్లించి పంట బీమా సదుపాయం పొందాలని రైతులను కోరారు. పంట నమోదు మరియు పంట బీమా యొక్క విశిష్టత ఉపయోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ నాగమణి పాల్గొన్నారు.

## నంద్యాల చెక్ పోస్ట్ లో రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించండి.





### రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

**కర్నూలు పల్లె వెలుగు.** ....నంద్యాల చెక్ పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో ఉన్న కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ లో జరిగిన రోడ్డు ప్యాచ్ వర్క్ లను మరియు %చీం% రోడ్డుకు సంబంధించిన వర్కులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ట్రాఫిక్ కు అడ్డంగా ఉంది దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ఈ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. కర్నూలు నగరంలో " మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్"కార్యక్రమంలో భాగంగా నంద్యాల చెక్ పోస్ట్ లోని రోడ్డులో ప్యాచ్ వర్కను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి,జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య. ఆర్ అండ్ బి, %బాజు% మహేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు.ఈ కార్యక్రమంలో పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి,జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య. ఆర్ అండ్ బి, %బాజు% మహేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు.

## డిసెంబర్ 06 ఫాసిస్ట్ వ్యతిరేక దినం : ఎస్ డి పి ఐ.

**వెలుగోడు డిసెంబర్ 06 పల్లె వెలుగు**

వెలుగోడు ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 6 ఫాసిస్ట్ వ్యతిరేక దినం ప్రార్ధన స్థలాల చట్టాన్ని అమలు చేయండి అనే నినాదంతో మదీనా మసీదు సెంటర్ లో నిరసన నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రాజ్యాంగ వ్యతిరేక సంఘటనల గురించి మసీదుల పైన దాడుల గురించి 1991 ఆక్ట్ ను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం శ్రీశైలం నియోజకవర్గం కమిటి సభ్యుడు హాఫిజ్ షఫీ మాట్లాడుతూ మనమంతా సహెూదర భావంతో కలిసి మెలిసి ఉండాలి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అదేవిధంగా మసీదుల పైన ప్రార్ధన మందిరాల పైన జరుగుతున్న దాడులను ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఉప అధ్యక్షులు ఖాజా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్, కార్యదర్శి తౌసీఫ్, కోశాధికారి మొయిన్, అసెంబ్లీ కమిటి సభ్యులు మరియు వెలుగోడు బ్రాంచ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వేచ్ఛసమానత్వాన్నిఅందించినఘనత అంబేద్కర్ దే,

### దళిత సంఘాల నాయకులు,



**ఆత్మకూరు డిసెంబర్ 6 పల్లె వెలుగు** భారతదేశంలోని కులమత బేధాలు లేవని మనిషి అనే ఒకే ఒక జాతి ఉందని ప్రతి మనిషికి స్వేచ్ఛ సమానత్వాలును అందించే సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంగా జీవించేలా హక్కు కల్పించిన మహెూన్నత వ్యక్తి మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దళిత సంఘాల నాయకులు చిలుక రాబిన్ సన్ రాజు, మురహరి మల్లయ్య, శీలం శేషు, చింతలయ్య, సుధాకర్,మల్లెల ఎలీషా, దరగయ్య బుజ్జిలు అన్నారు, శుక్రవారం రాజ్యాంగ నిర్మాత బాడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు,ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి సమానమేనని మనుషులంతా ఒక్కటే ఏ భేదము లేదంటూ ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ సమానత్వం అందేలా రాజ్యాంగాన్ని రచించిన మహెూన్నతవ్యక్తి అంబేద్కర్ అని అన్నారు,సమాజంలో ప్రతి వ్యక్తి గౌరవంగా ఉన్నంతంగా ఉన్నారు అంటే అది కేవలం అంబేద్కర్ కల్పించిన అవకాశమేనని బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహా మేధావి అంబేద్కర్ అని అన్నారు, అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తూ ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదే అంబేద్కర్ కు అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు,ఈకార్యక్రమంలోదళిత సంఘాల నాయకులు బాలరాజు,క్రిస్టఫర్,వరదరాజులు,పుల్లయ్య,రవికుమార్,లింగన్న, పుల్లయ్య నాని స్వామినాథం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం

### జూనియర్ పశువైద్య అధికారి పి శ్రీరాములు

**కర్నూలు పల్లె వెలుగు** ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం విజయవంతం చేయాలని పశువర్దక శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లూరు 33 వ వార్డు లో ఎనిమినేటరుగా పి శ్రీరాములు ఎనీమినేషన్ చేస్తూ పశువులు ఉన్నవి లేనివి అన్ని వివరాలు సేకరించి ఎనిమినేటర్ ఎలిమినేషన్ చేశారు. పశువైద్యాధికారి మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు మీ ఇంటిలో ఉన్నటువంటి పశువుల వివరాలను పశువైద్యాధికారికి తెలియజేయాలని ప్రభుత్వం సూచించింది దాని ప్రకారం ప్రజలు పశువైద్యాధికారికి మీ పశువుల వివరాలను తెలియజేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు లోని ప్రజలు బాలు ,పవన్ సాలమ్మ రాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి.



**వెలుగోడు డిసెంబర్06 పల్లె వెలుగు** భారత రాజ్యాంగ నిర్మాత చదువులో 16 డిగ్రీలు పూర్తిచేసిన మేధావి భారత దేశ రాజ్యాంగాన్ని రచించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు వెలుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. అంబేద్కర్ చిత్రపటానికి వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జైపాల్ పూలమాలవేసి నివాళు లర్పించారు. తర్వాత జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, ఎస్సీ నాయకుడు రాయప్ప, గ్రామపంచాయతీ సిబ్బంది , అన్ని కులాల సంఘాల పార్టీల నాయకులు నివాళు లు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలోని ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడానికి , దేశ ప్రజలందరి హక్కులను కాపాడటానికి రాజ్యాంగంలో చట్టాలను అమలు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఒకటవ సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నీటిముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి

**కొత్తపల్లి: డిసెంబర్ 6 పల్లె వెలుగు** శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన మండలంలోని నీటిముంపు నిరుద్యోగులకు 98 జీఓ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని నీటిముంపు నిరుద్యోలు బొల్లు ప్రసాద్బాబు యాదవ్, నాగర్జునగౌడ్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1609 మంది నీటిముంపు నిరుద్యోగులు ఉండగా అందులో 98 జీవో ద్వారా 965 మంది ఇప్పటివరకు ఉద్యోగాలు ఆయా శాఖల్లో పొందిఉన్నారన్నారు. ఇంకా 645 మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి కూడా ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు మొరపెట్టుకున్నామన్నారు. స్పందించిన ఆయన ఆశంబ్లీ సమావేశంలో సభదృష్టికి తీసుకువెల్లామని నిరుద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్-ప్రజా సంఘాలు

**పాములపాడు డిసెంబర్ 6 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడులో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అన్ని బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాసంఘాల నాయకులు కలిసి, ఆయన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ 68వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం,మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు తహసిల్దార్ సుభద్రమ్మ, సామాజికవేత్త డాక్టర్ డి. నాగన్న, జాతీయ బీసీ సంఘం కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీరాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రఘురామమూర్తి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటిగా కుల వ్యవస్థలు పోవాలని ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారన్నారు. ఈ కుల వ్యవస్థల వలన రాజకీయ నాయకులు కులాల మధ్య ,మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందుతున్నారన్నారు. కనుక మనమందరము కుల వ్యవస్థలను రూపుమాపడానికి నడుం బిగించాలన్నారు.

భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన భారతీయ ఆర్థికవేత్త, న్యాయవేత్త, సంఘ సంస్కర్త మరియు రాజకీయ నాయకుడు. ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన అంబేద్కర్, మహర్ కులానికి చెందిన రామ్‌జీ మలోజీ సక్‌పాల్ మరియు భీమాబాయి సక్పాల్‌లకు 14వ సంతానం, అంటరాని కులంలో పుట్టడం జరిగిందన్నారు.

పోరాటాలతో గుర్తించబడింది. అనేక సవాళ్ల కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్లను సంపాదించాడు.

సంఘ సంస్కర్తగా, అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారు మరియు మహిళల హక్కులు మరియు విద్య కోసం పాటుపడ్డారు. అతను "బహిష్కృతుల" కోసం విద్య మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి బహిష్కృత హితకారిణి సభను స్థాపించాడు మరియు సామాజిక అన్యాయాల గురించి అవగాహన పెంచడానికి అనేక ప్రచురణలను ప్రారంభించాడు.

అతని గుర్తించదగిన విజయాలలో కొన్ని భారత రాజ్యాంగాన్ని రూపొందించడం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అంబేద్కర్ అధ్యక్షత వహించారు, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం నిబంధనలను కలిగి ఉండేలా చూస్తారన్నారు.

దళిత బౌద్ధ ఉద్యమాన్ని చేపట్టి, అంబేద్కర్ 1956లో బౌద్ధమతాన్ని స్వీకరించారు, దీని ద్వారా లక్షలాది మంది దళితులు దీనిని అనుసరించేలా ప్రేరేపించారు.

తన జీవితాంతం, అంబేద్కర్ భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సహా అనేక గౌరవాలను పొందారన్నారు, ఇది అతనికి మరణానంతరం 1990 లో అందించబడిందన్నారు. నేడు, అతను సామాజిక న్యాయం మరియు సమానత్వం యొక్క ఛాంపియన్‌గా జ్ఞాపకం చేసుకున్నాడన్నారు. వివక్షతకు మరియు అణచివేతకు వ్యతిరేకంగా పోరాడటానికి తరాలను ప్రేరేపించాడన్నారు. అంబేద్కర్ గారు చనిపోయే ముందు ఈ దేశానికి నేను చేయవలసినది ఇంకా చాలా ఉందని, సాధించవలసినది ఎంతో ఉన్నదని అన్నారు. అంబేద్కర్ చనిపోయే ముందు చాలా మధనపడి బుద్ధం శరణం గచ్చామి, సంఘం శరణం



గచ్చామి, ధర్మం శరణం గచ్చామి అని మహాత్ముడు తుది శ్వాస విడిచారన్నారు. గత పది సంవత్సరాలుగా మతతత్వ పార్టీలు, వారి గుండాలు బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అమాయకులపై దాడులు చేసి చంపుతున్నారన్నారు. అంతేకాకుండా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని, మనమందరం ఏకమై భారత రాజ్యాంగాన్ని ఓటు అనే ఆయుధంతో కాపాడుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కె.నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రఘురామ మూర్తి, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎం.రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి లింగాల.స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. షేక్షావలి, ఎస్టీ సెల్ నాయకుడు,సామాజిక కార్యకర్త వేంపెంట నాగేశ్వర్ నాయక్, ముద్రగడ శ్రీనివాసరావు, ఇస్కాల జాన్ బాబు, ప్రైవేట్ టీచర్ గోవిందు, లాయర్ బతుకులయ్య, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ %ఢ% సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం- బి.గోపాల్, ఉపాధ్యాయులు దామరేకుల.రవి, కలబండి.రాజశేఖర్, ఎస్.స్వామిశేఖర్, సుబ్బానాయక్. రాంప్రసాద్, విజయబాబు, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోండి,




**ఆత్మకూరు డిసెంబర్ 6 పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు భూ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రత్యేక ధికారి సుధారాణి, తహశీల్దార్ రత్న రాధిక లు అన్నారు, శుక్రవారం మండలంలోని ఇందిరేశ్వరం గ్రామంలో రెవిన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు, ఈ సదస్సులో పట్టాదారు పేరు మార్పుల కోసం 3,రాస్తా సమస్య కోసం 1, యుఫ్ లైన్ కొరకు 2, మొత్తం 6, దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు, ఈ సందర్భంగా ప్రత్యేకధికారి.సుధారాణి,తహశీల్దార్.రత్నరాధిక,మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు రీసర్వే రెవిన్యూఅధికారులసమక్షంలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఆయా గ్రామాల్లో రెవిన్ సదస్సులు నిర్వహించినప్పుడు ప్రజలు రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని వాటిని అక్కడే పరిశీలించి త్వరతగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు, ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోని భూ సంబంధిత సమస్యలనుపరిష్కరించుకోవాలనికోరారు,ఈసదస్సులల్లో రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు,

## బదిలీపై వెళ్ళుచున్న సిబ్బందిని ఘనంగా సన్మానం చేసిన ఎస్పై- సురేష్ బాబు



**పాములపాడు డిసెంబర్ 6 పల్లె వెలుగు** -ఇటీవల నంద్యాల జిల్లా ఎస్పీ- ఆదిరాజ్ సింగ్ రాణా గత 05 సంవత్సరముల నుండి, వివిధ పోలీస్ స్టేషన్ లలో పని చేయుచున్న పోలీస్ సిబ్బందికి బదిలీలు చేపట్టగా అందులో భాగముగా పాములపాడు పోలీస్ స్టేషన్ లో గత 05 సంవత్సరములుగా పని చేయుచున్న హెడ్ కానిస్టేబుల్- ఎర్రన్న ని సంజామల పోలీస్ స్టేషన్ కు మరియు కానిస్టేబుల్ శ్రీనివాసులు ని ఆత్మకూరు యుపిఎస్ కు బదిలీ చేయడం జరిగిందని ఎస్పై- కె.సురేష్ బాబు తెలిపారు.

ఈసందర్భముగా పాములపాడు ఎస్ఐ- కే.సురేష్ బాబు బదిలీపై వెల్లుచున్న సిబ్బందిని శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, ఘనంగా సన్మానించడం జరిగింది. వారి సేవలను కొనియాడి భవిష్యత్తులో మరింత చురుకుగా పనిచేసి, పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సన్మానకార్యక్రములో పాములపాడు ఎస్పై- కే.సురేష్ బాబు గారితోపాటుగా ఏఎస్ఐ- యేసయ్య, హెడ్ కాన్సి టేబుల్స్ రమణ, అల్లా బకాష్ అదేవిధముగా పోలీస్ సిబ్బంది చెన్నయ్య, ఖాజా, యాగంటి, శివ ప్రసాద్, రసూల్ లు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..



## తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారంఆళ్లగడ్డ మండలం ఆర్. కృష్ణాపురం గ్రామంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సులో హౌసింగ్ పీ.డీ. వెంకటసుబ్బయ్య, సబ్ రిజిస్టర్ చైతన్య రాయలు, పంచాయతీ కార్యదర్శి నరసింహులు,ఆర్ ఐ నర్సిరెడ్డి, వీఆర్వోలు సంజీవ రాయుడు,గోవిందరెడ్డి కిషోర్ , హసన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా రైతులు తమ పొలాలకు సంబంధించి సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులలో అర్జీలు సమర్పిస్తే వారికి 45 రోజుల లోపల న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్, భూమి సంబంధిత సమస్యలు ఉన్నవారు , మ్యుటేషన్ , క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లతోపాటు అన్ని సేవలను ప్రజలు ఉచితంగా పొందవచ్చు అన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పనులు కావడం లేదని ఇబ్బందులు పడుతున్న రైతులు రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారులను సంప్రదించాలన్నారు ఈ సదస్సులు నేటి నుండి మొదలయ్యి 2025

జనవరి 8 వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో పాసుబుక్కులలో పేరు తప్పు ఉన్న, మ్యుటేషన్ తదితర అన్ని సమస్యలను గ్రామ సభ ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలే కాకుండా గ్రామంలో ఇతర సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు జిల్లా




హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా వ్యాప్తంగా 2822గృహాలను మంజూరు చేసింది అన్నారు.ఇందులో భాగంగా ఇప్పటివరకు 1872 గృహాలు పూర్తయి అన్నారు మిగిలిన 950 గృహాలు వివిధ దశల్లోనిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు.ఇప్పటివరకు 66% పనులు పూర్తయ్యాయని మిగిలిన 34% పనులు డిసెంబర్ 20 తేదీలోపు పూర్తి చేస్తామన్నారు.ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ చైతన్య రాయల్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అధికారులే గ్రామ ప్రజల వద్దకు రావడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి వెంకట శివారెడ్డి రఘురామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మీకే చెప్తున్న వినండి

ఈ సమాజం ఇలా పెడదారుణ పడటానికి మీరు ఒక కారణమే కదా...?
తరగతి గదిలో ఉపాధ్యాయుడిని కొట్టి చంపిన విద్యార్థులు......
తప్పు ఎవరిది.....?
తప్పు చేయొద్దని దండించిన ఉపాధ్యాయుడిదా....?
దండన నేరమంటున్న అధికారులదా......?
మా పిల్లవాడిని కొట్టడానికి నీవు ఎవరు అని అడుగుతున్న తల్లిదండ్రులదా....?
నేడు ఉపాధ్యాయుల పరిస్థితి ఎలా ఉందో తెలుసా.....?
బడికి ఆలస్యంగా వచ్చిన అడగకూడదు....
అసలు రాకపోయినా ఏమీ అనకూడదు.....
చదవకపోయినా ఒక మాట కూడా అనకూడదు.....
తప్పు చేసినా దండించకూడదు......
ఇంటి పని ఇవ్వకపోతే ఇవ్వలేదంటారు ఒకరు......
ఇస్తే మావాడు రాయలేడు అంటారు ఇంకొకరు......
పిల్లలు క్రమశిక్షణలో లేరని అంటారు...
క్రమశిక్షణలో పెడదామంటే
సహకరించని తల్లిదండ్రులు....
మావాడు ఫోన్ చూసి చెడిపోతున్నాడంటారు.....
పిల్లలకు ఫోన్ ఇస్తున్నది ఎవరు......?
ఉపాధ్యాయులా.....?
తల్లిదండ్రులా......?
విద్యార్థుల వెంట్రుకలు కటింగ్ చూశారా....?
అలా వద్దని చెబుతాడు ఉపాధ్యాయుడు.....
ఏ తల్లిదండ్రులైనా అలా వద్దని ఏనాడైనా చెప్పారా.....?
పరీక్షల్లో మంచి మార్కులు వస్తే మా పిల్లలు బాగా చదివారు అంటారు....
ఫెయిల్ అయితే..... తక్కువ మార్కులు వస్తే.... ఉపాధ్యాయులు చదువు చెప్పలేదంటారు.....

**హు....... ఇదెక్కడి న్యాయం** ఉపాధ్యాయులంటే ఉద్యోగం చేసే వ్యక్తులు మాత్రమే కాదు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే వాళ్ళు.... అని తల్లిదండ్రులు, అధికారులు, ఈ సమాజం గుర్తించనంతవరకు..... ఉపాధ్యాయులు దోషులుగా నిలబడాలి, మానాన్ని, ఇలా ప్రాణాన్ని కూడా కోల్పోవాలి.

ఓ ఉపాధ్యాయుని ఆవేదన

## భూ సమస్యల పరిష్కారంకు రెవెన్యూ సదస్సులు

**వెలుగోడు డిసెంబర్ 06 పల్లె వెలుగు** గత వైసీపీ ప్రభుత్వం చేసిన రీసర్వే వల్ల కొన్ని తప్పిదాలు జరిగాయని తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన వెలుగోడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అటవీ శాఖ అధికారిని , రెవెన్యూ సదస్సుల స్పెషలాఫీసర్ నాగమ హేశ్వరి , దేవాలయాల శాఖ అధికారిని స్వర్ణముఖి , మండల సర్వేయర్ ఉపేంద్ర, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జైపాల్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్ , జనసేన పార్టీ అధ్యక్షుడు సాలు భాష , టిడిపి సీనియర్ నాయకులు అమీర్ హంజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారంకు ఈ రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పరిష్కారం సులభం అవుతాయన్నారు. దీన్ని ప్రజలు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల నిర్మూలనకు కృషి

## కౌమార బాలికల రక్షణకు కృషి చేయాలి

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6, పల్లె వెలుగు** మహిళలు, శిశువులలో పౌష్టికాహారం లోపం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు జరగకుండా అందరు కృషి చేయాలనీ ఐ సి డి ఎస్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి లీలావతి తెలిపారు. శుక్రవారం

**ఆళ్లగడ్డ పట్టణంలోని**

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి భవనంలో కిషోరి వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి మాట్లాడుతూ మహిళలు, శిశువులలో పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అలాగే న్యూట్రిషన్ విలువలు అధికంగా ఉండే చిరుధాన్యాలు, పండ్లు తదితర ఆహార పదార్థాలను తినడం ద్వారా పౌష్టికాహార లోపాన్నిఅధిగమించవచ్చునని తెలిపారు. కూరలలో వాడే కరివేపాకు వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుందని వివరించారు. బాల్య వివాహాల చట్టాలపై లైంగిక వేధింపులను గురించి, బాలల హక్కుల పై అవగాహన కల్పించారు. అలాగే కౌమార బాలికల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలకు ఆత్మ రక్షణ కోసం యోగా కరాటే వంటి అంశాలపై అవగాహన కల్పించాల న్నారు. ఏదైనా అనుకోను విపత్కర పరిస్థితిలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181 గురించి ప్రతి గ్రామంలో అందరికీ తెలియ జేయాలని సూచించారు.







ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని తేజేశ్వరి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మండల విద్యాశాఖ అధికారిని శోభ వివేకవతి, ఏపీఎం గోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ సరోజ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, దస్తగిరమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు రమణ నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ షాపింగ్ మాల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో నూతనంగా షాపింగ్ మాల్ రావడం చాలా సంతోషంగా ఉందని సిఎంఆర్ షాపింగ్ మాల్ 39వ బ్రాంచ్ ను నంద్యాలలో ఏర్పాటు చేయడం చాలా శుభసూచికమని ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తక్కువ ధరలకు నాణ్యమైన వస్తువులు , బట్టలు ఇక్కడ లభిస్తాయని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల డిఎస్పి , డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కంపారిటివ్ స్టేట్మెంట్ ఆధారంగా రివ్యూ నిర్వహణ

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో గడిచిన సెప్టెంబరు, అక్టోబర్ , నవంబర్ నెలలకు సంబంధించి జిల్లాలో నిర్వహించిన పనులు నమోదైన కేసుల గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా గడిచిన మూడు నెలలో జరిగిన ఎన్ఫోర్స్మెంట్ , అవగాహన కార్యక్రమాలు, నేరాల నియంత్రణకు తీసుకున్న చర్యలు, నమోదైన కేసుల వివరాలు, కాబట్టి కేసులలో రికవరీ మొదలగు పార్టీ గురించి ప్రతి నెలకు కంపారిటివ్ స్టేట్మెంట్ ఆధారంగా సమీక్ష నిర్వహించడం జరిగింది.జిల్లాలో గత మూడు నెలల్లో జరిగిన ప్రాపర్టీ కేసులలో రికవరీ ఎలా చేయాలి పెండింగ్ ఉన్న కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు వేగవంతం చేసి రికవరీ చేసే విధంగా దిశా నిర్దేశం చేశారు. అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందికి నగదుతో పాటు ప్రశంశాపత్రాలు ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ప్రస్తుతం సైబర్ క్రైమ్ కేసులు జరుగుతున్న తరుణంలో ప్రజలు సైబర్ క్రైమ్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తం చేసేందుకు స్వీయ నియంత్రణ ముఖ్యమని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యమైన కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన స్పీడ్ ట్రైల్ మానిటరింగ్ సిస్టమ్ కిందికి తీసుకొని రావాలని, కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయస్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు.అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలలో రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారిపై నిఘా ఉంచాలని, పలుమార్లు నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని, పోలీస్ వారి మాటలను బేఖాతరు చేస్తూ తీరు మార్చుకొని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , డీఎస్పీలు రవికుమార్ ,శ్రీనివాస్ ,రామంజి నాయక్ పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు**

):నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థి, యువజన,న్యాయవాదుల,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, మన భవిష్యత్తును కాపాడుకుందాం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది. షేక్ రియాజ్‌లి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డ్రిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సునీత స్టేట్ జనరల్ సెక్రెటరీ అసిస్టెంట్ ప్రొఫెసర్.డాక్టర్ నిరంజన్ సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జీవన్ రాజు,మాదిగ న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రెటరీ పుల్లన్న

హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

అంబేద్కర్ పటానడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాని నిర్మించి పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని,ప్రపంచ దేశాలలోనే గొప్ప చరిత్ర కలిగిన మహానుభావుడని, యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని,అంబెడ్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ మరణాంతర%శీ% భారత దేశ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ఇచ్చి గౌరవించిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్, న్యాయవాదులు జగదీష్ ,మధు,శ్రీనివాసులు, కళాశాల లెక్చరర్ సునీల్ కుమారి మరియు అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోండి



## కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . ( పల్లె వెలుగు** ):గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని పారామీటర్లలో నిర్దేశించిన లక్ష్యాన్ని చెరుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి అయితే ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా నిబంధనలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. హెపటైటిస్ బి, కిశోర బాలికల స్క్రీనింగ్, వ్యాధి నిరోధక టీకాల ప్రక్రియ క్రమం తప్పకుండా రెగ్యులర్ గా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డి.ఎస్.పి, ఇతర అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో మూడు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలు, రెండు రెన్యూవల్ స్కానింగ్ కేంద్రాలు, మూడు మాడిఫికేషన్ స్కానింగ్ కేంద్రాలు, మూడు ఏ ఆర్ టి క్లినికులతో పాటు ఏఆర్టి బ్యాంకు ప్రతిపాదనలను పరిశీలించి కలెక్టర్ మంజూరు చేశారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిఎస్పి శ్రీనివాసులు, మదర్ సొసైటీ ఎన్జీవో రామారావు, డిస్టిక్ ప్రోగ్రాం కన్సల్టెంట్ సుమలత, డెమో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3,4,5 వ తేదీలలో జరిగిన "సంసద్ సంపర్క్ అభియాన్ "



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు** ఢిల్లీలో విశ్వ హిందూ పరిషత్ " విశేష సంపర్క విభాగం" ఆధ్వర్యంలో "సంసద్ సంపర్క అభియాన్" లో భాగంగా గౌరవ పార్లమెంట్ సభ్యులను కలవడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌరవ పార్లమెంట్ సభ్యులను,రాజ్యసభ సభ్యులను కలిసి దేశంలో అన్ని దేవాలయాలను ప్రభుత్వ కబంధహస్తాల నుంచి విడిపించి స్వయం ప్రతిపత్తి కలిగించాలని, మైనారిటీ విద్యాహక్కుల పేరుతో ఆర్టికల్ 29,30 లను అడ్డుపెట్టుకొని దేశ అంతర్గత భద్రతకు ముప్పు కలిగిస్తున్న టువంటి మతపరమైన విద్యాలయాల పై జాతీయ దర్యాప్తు సంస్థ ద్వారా విచారణ జరిపించాలని గౌరవ పార్లమెంట్ సభ్యులను కోరడమైనది. అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్ ను కలిసిన భూమా విఖ్యాత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు** రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ను మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు నంద్యాల విజయ పాల డైరీ లో జరుగుతున్న అవినీతి ఆళ్లగడ్డ అభివృద్ధి పై మాట్లాడారు ఈ సందర్భముగా సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ పాల డైరీ లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేసి చర్యలు తీసుకుంటానన్నారు అలాగే ఆళ్లగడ్డ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు** :విజయవాడ ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్యా శాఖ మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించినందుకు మౌలానా ముస్తాక్ అహ్మద్ లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ. ఈనెల 9వ తేదీన ఉదయం విజయవాడ నగరంలోనీ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణస్వీకారనికి తప్పకుండా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

# దస్తగిరి స్వామిని దర్శించుకున్న ఇరిగెల బ్రదర్స్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎం.వి నగర్ ఉన్న దస్తగిరి స్వామి దర్గా కందూరు కార్యక్రమానికి శుక్రవారం నాడు ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగెల రామ పుల్లారెడ్డి జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి స్వామి దర్గాను దర్శించుకొని స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు స్వామివారి ఆశీర్వచనాలు అందుకున్నారు ఎల్బీనగర్ వార్డు కౌన్సిలర్ దూదేకుల గురుమూర్తి కమిటీ పెద్దల ఆహ్వాన మేరకు ఇరిగెల బ్రదర్స్ హాజరయ్యారు అంతకుముందు ఎంవీ నగర్కు చేరుకున్న వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జి ఆదిత్య చంద్రారెడ్డి జనసేన నాయకులు, కార్యకర్తలు ఇరిగేల అభిమానులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ పరిధిలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యం ఎమ్మెల్యే భూమా

## నాడు మాట ఇచ్చాం నేడు మాట నెరవేస్తున్నాం

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6,పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో ఎక్కడా కూడా నిరుద్యోగ యువతి, యువకులు ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ఐటీ అండ్ స్కిల్ డెవలప్మెంట్ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న అన్ని కంపెనీలతో మాట్లాడి ఆళ్లగడ్డ పట్టణంలో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అనంత డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళా కు 3 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాబ్ మేళాను ఉపయోగించుకొని ప్రయోజకుల అవ్వాలని గతంలో తాను ఎన్నికల కంటే ముందు ఆళ్లగడ్డ తాలూకాలో 5 వేల ఉద్యోగాలు ఇప్పిస్తానని నాడు మాట ఇవ్వడం నేడు నెరవేర్చడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆళ్లగడ్డ లో ప్రతి నెల జాబ్ మేళా తోపాటు, త్వరలో సొంతంగా విగ్ తయారయ్య కంపెనీ ఆళ్లగడ్డలో నిర్మిస్తున్నామన్నారు. త్వరలో సోలార్ కంపెనీ కూడా నిర్మిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు వచ్చేలా చూసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహానంది పుణ్యలో శ్రీశైలం ఈవో పూజలు



**మహానంది డిసెంబరు 6 పల్లె వెలుగు** – మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీశైలం ఈవో శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు.శుక్రవారం మహానంది పుణ్యక్షేత్రానికి వచ్చిన ఆయనకు టెంపుల్ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి,వేదపండితులు,అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం కల్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆయన వెంట శ్రీశైలం పిఆర్ఓ శ్రీనివాసరావు, నీలకంఠం రాజు,మల్లయ్య,తదితరులు ఉన్నారు.





# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో 62 వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నందు 62 వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని హెూంగార్డ్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ "పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు" అని తెలియజేశారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే హెూంగార్డులకు ఎన్ని సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హెూంగార్డులకు అభినందనలు తెలిపారు. హెూంగార్డ్స్ నంద్యాల జిల్లా 494 హెూం గార్డ్స్ మంది శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, లా %డ% ఆర్డర్స్ డ్యూటీ, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల యందు, దేవాలయాల యందు భద్రత కొరకు మరియు టెక్నికల్ కెటగిరీల యందు పనిచేయుచున్నారు మరియు పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హెూంగార్డులు విధులను కూడా నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా ఎక్కడ కూడా రాజీ పడకుండా నిస్వార్థ సేవే మా దృఢ నిచ్చయం అనే విధంగా విధులు నిర్వహిస్తున్నందుకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు మరియు మీ సంక్షేమం కోసం పోస్టల్ యాక్షిడెంటల్ పాలసీని ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 15 లక్షలు మీ కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.





## పెరవలిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మద్దికెర మండలం, పెరవలి లోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్ చే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, మాజీ సర్పంచ్ వెంకట రామవర్మ, మాజీ చైర్మన్ పుల్లారెడ్డి, దస్తగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ కారుమంచి మల్లిఖార్జున, పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారామి రెడ్డితో పాటు స్థానిక మహిళా భక్త బృందం సభ్యులు, భాగవత సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా పట్టివేత..వ్యక్తి అరెస్ట్

ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు.



నందికొట్కూర్ డిసెంబర్ 6 పల్లె వెలుగు ) జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు తమ సిబ్బందితో కలిసి శు క్రవారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఆకస్మికంగా దాడులు కొనసాగించారు. దాడుల్లో నాటు సారా అమ్ముతున్న షికారి రాజేష్ (24)ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ విక్రయాలు కొనసాగించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్స్ శివన్న, మధు ప్రసాద్, సంధ్యారాణి పాల్గొన్నారు.

## బి ఎస్ ఎన్ ఆర్ ఎం వెటర్నరీ అండ్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 6 పల్లె వెలుగు బి ఎస్ ఎన్ ఆర్ ఎం కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఎక్కడ చదివే విద్యార్థిని, విద్యార్థులందరికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బి ఎస్ ఎన్ ఆర్ ఎం వెటర్నరీ అండ్ అగ్రికల్చర్ కాలేజీ ఫేర్వెల్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై

ముందుగా భూమా నాగిరెడ్డి, శోభ నాగిరెడ్డి ల ఫోటోలకు పూలమాలవేసి నమస్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూమా శోభ నాగిరెడ్డి స్థాపించిన ఆల్వా కాలేజీ ని బి ఎస్ ఎన్ ఆర్ ఎం గా పేరు మార్చి వెటర్నరీ అండ్ అగ్రికల్చర్ కాలేజీ గా నామకరణం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఈ కాలేజీ తెరవనివ్వకుండా ఎన్నో ప్రయత్నాలు చేసి చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అండగా మేముంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అజ్ఞాతంలో ఉన్న నాగరాజు కుటుంబాన్ని పిలిచి పోలీసు అధికారులు సమస్య పరిష్కరించాలి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు ఆర్యవైశ్యుడు నాగరాజు కుటుంబం రెండు రోజుల క్రిందట నాకు న్యాయం జరగడం లేదు నా రూము బాడుగకు తీసుకొని అద్దె అడుగుతే నన్ను బెదిరిస్తున్నారని మాకు ప్రాణహాని ఉందని మాకు న్యాయం జరగడం లేదని సెల్ఫీ వీడియో తీసి అజ్ఞాతంలోకి వెళ్లిన వారి ఆచూకీ తెలుసుకొని పిలిపించి మాట్లాడి తగు న్యాయం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు .అనంతరం మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయిన తర్వాత రోజు రోజుకి దోపిడీలు. దొంగతనాలు. రౌడీజాలు. హత్యలు. వడ్డీ వ్యాపారులు .ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం చిన్నపిల్లలపై అత్యాచారాలు. మనిషికి మనిషి ఏదైనా సమస్యలలో మాట్లాడుకుండేటప్పుడు మాకు ఆ రాజకీయ నాయకులు తెలుసు ఈ రాజకీయ నాయకులు తెలుసు అంటూ ఎదుటివారిని బెదిరించడం .ఇలా అనేక సమస్యలు పెరుగుతున్నవి కానీ తగ్గడం లేదు నంద్యాల అంటే మంచి గుర్తింపు కలదు నంద్యాలలో పుట్టి పెరిగిన మనకు తెలుసు బయట నుండి వచ్చిన వారికి తెలియదు కనుక నంద్యాల ప్రశాంత వాతావరణంలో ఉండాలంటే పట్టణంలో ఉన్న 42 వార్డులలో పోలీసు వారి నిఘా ఇంటలిజెన్స్ వారి నిఘా సీసీ కెమెరాల నిఘా ఉండి పై స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలతో ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పటి వారు ఉన్న ఏరియాలలో భయపడకుండా కాల్ మనీ రౌడీయిజం దొంగతనాల గురించి చర్చించుకుంటే కొంతవరకు పై సమస్యలు తగ్గుతాయని భావిస్తున్నాను

ఏది ఏమైనా సెల్ఫీ వీడియో తీసి అజ్ఞాతంలోకి వెళ్లిన ఆర్యవైశ్యులు నాగరాజు వారి కుటుంబాన్ని పిలిసి న్యాయం చేయాలి పోలీసు వారు తలుచుకుంటే ఎక్కడ ఉన్నా వారిని కనిపెట్టగలరు ఎందుకంటే రోజులు గడిచే కొద్దీ నాగరాజు కుటుంబం మనస్తాపానికి గురి అయ్యి తప్పుడు నిర్ణయం తీసుకొని ఏదైనా జరగరానిది జరిగితే నంద్యాలకు మరల ఒక మచ్చ ఏర్పడుతుంది దానివల్ల రాష్ట్రవ్యాప్తంగా నంద్యాలకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు .

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి కృషి.

### శ్రీధర్ రెడ్డి. డిఆర్డిఏ పిడి , మండల స్పెషల్ ఆఫీసర్.



నందికొట్కూర్ డిసెంబర్ 6 ( పల్లె వెలుగు ) రైతుల భూ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని , సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో మండల తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న రైతుల నుంచి పలు సమస్యలపై అర్జీ లను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ అధికారి ఉమాపతి, డిప్యూటీ తాసిల్దార్ మరియు మండల సర్వేర్, మరియు వీఆర్వోలు స్వాములు, వెంకటేశ్వర్లు, ఆనంద్, నరసింహులు, మద్దిలేటి, సోమన్న, మరియు రిజిస్ట్రేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బలిజల కు అండగా ఉంటా

**మీ అభివృద్ధికి తోడవుతా**

**గోరంట్లలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ భూమి పూజకు మంత్రిని ఆహ్వానించిన గోరంట్ల మండల బలిజలు**

**గోరంట బలిజల సౌకర్యం కమ్యూనిటీ భవనం.. దానికి కావలసిన భూమి సమకూరుస్తా.**

**ఈనెల 15న గోరంట్లబస్టాండ్ వద్ద విగ్రహ భూమి పూజ**

**కాపు కార్పొరేషన్ తో పాటు కాపు నేస్తంతో బలిజల కు చేయూతనిస్తాం**

**గోరంట్ల మండల బలిజ సంఘం నాయకులకు హామీ ఇచ్చిన. రాష్ట్ర బీసీసంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత**



అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 6 . పల్లె వెలుగు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి బలిజ కాపులు కీలక పాత్ర పోషించారని ప్రస్తుతం బలిజల అభివృద్ధికి అండగా ఉంటామని మీకు తోడై నడుస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంఘ%ీ% నాయకులు తరలివెళ్లి మంత్రి సవిత కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 15న గోరంట్ల పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయబోవు శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ భూమి పూజ కార్యక్రమాలకు మంత్రిని సంఘం నాయకులు ఆహ్వానించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గోరంట్లలో చేపట్టబోవు కృష్ణదేవరాయల భూమి పూజ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని వాటితో పాటు సంఘం నాయకుల అభ్యర్థన మేరకు కళ్యాణ మండపానికి ప్రత్యేకంగా భూమి ని కేటాయిస్తామని మంత్రి సవిత తెలిపారు.కమ్యూనిటీ భవన నిర్మాణానికి కాపు కార్పొరేషన్ ద్వారా సైతం నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

కాపు కార్పొరేషన్ తో పాటు కాపు నేస్తం ద్వారా ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలకు అత్యధిక నిధులు కేటాయించి తద్వారా బలిజలకు చేయూతనిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బలిజ సంగం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



## శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి సహకరించండి





నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని నంద్యాలలోని కలెక్టర్ వారి కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.అదేవిధంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లను కూడా కార్యనిర్వహణాధికారివారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అధికారులందరికీ స్వామివార్ల ప్రసాదం, 2025 సంవత్సరపు డైరీ, క్యాలెండర్లు కూడా అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో సీనియర్ వేదపండితులు గంటిరాధకృష్ణశర్మ, అర్చకస్వాములు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

